Nava CHAITANYA

STUDY MATERIAL

PERSPECTIVES IN EDUCATION

Useful for
DSC School Assistant
S.G.T
T.E.T

By
Chaitanya Kumar.S
Rama Krishna Nagar,
Chintalapudi, West Godavari District
Ph: 9441687174

And
Sri Sai R.K. Study Circle Team
Gantavari street, Chintalapudi
DSC., TET., DIET
APRJC, POLYTECHNIC
COACHING CENTRE

జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం - 2005

జాతీయ విద్యా ప్రణాళికా చట్రం-1988

- అహింసా వాదం ప్రవచించే సామాజిక సంబంధాలకు విద్య పునాదిగా ఉండాలి
- విద్య ద్వారా విద్యార్థి సామాజికీకరణ చెందాలి. సమాజాన్ని మార్చాలి
- ప్రతి వ్యక్తి స్వంత ప్రతిభనూ, సామర్థ్యాన్ని గుర్తించి ఉద్దీప్తం చేసుకోగలిగితే ఇతరులతో కలిసి సమిష్టిగా కృషి చేయగలిగితే ప్రపంచాన్ని మార్చవచ్చు
- 1976 దాకా పాఠ్య ప్రణాళికా బోధనతో సహా పాఠశాల విద్యకు సంబంధించిన అన్ని అంశాలపై రాష్ట్ర ప్రభుత్వాలకు సంపూర్ణ అధికారాలు ఉండేవి. కొన్ని ప్రధాన విషయాలలో మాత్రం కేంద్రానికి కొంత మార్గదర్శకత్వం వహించేది.
- జాతీయ విద్యా విధానం 1968. NCERT వారి పాఠ్య ప్రణాళికా చట్రం 1975 ఈ నేపథ్యంలోనే వచ్చాయి
- 1976 లో విద్యను ఉమ్మడి జాబితాలో చేరుస్తూ రాజ్యాంగ సవరణ చేయడం జరిగింది.
- మన దేశంలో 1952 మొదలియార్ కమిషన్, 1964-66 కొఠారి విద్యా కమిషన్ సిఫార్సుల మేరకు రూపొందించిన విద్యా ప్రణాళిక అమలు పరచబడుతున్న కాలంలో జాతీయ విద్యా విధానం-1986 లో పార్లమెంటు ఆమోదం పొందినది
- 1986 లో మొట్టమొదటిసారిగా జాతీయ విద్యా విధానం NPE అమలులోకి వచ్చింది
- ఈ జాతీయ విద్యా విధానం దేశం అంతటికీ ఒక పాఠ్య ప్రణాళిక ఉండాలని సిఫార్సు చేసింది
- జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రాన్ని రూపొందించే, ఆ తరువాత దానినిసమీక్షించే భాధ్యతను NCERT కు అప్పగించబడింది
- 1984 లో జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రాన్ని రూపొందించారు.
- జాతీయ విద్యా విధానం అమలులోకి రావడంతో జాతీయ విద్యా వ్యవస్థ కోసం పాఠ్య ప్రణాళికను పునఃరచించుకొనేందుకు ప్రయత్నాలు జరిగాయి.
- అలా రూపొందించబడినదే జాతీయ విద్యా ప్రణాళికా చట్రం 1988.

దీనిలోని ముఖ్య లక్ష్యాలు

- జాతీయ అభివృద్ధి, లక్ష్యాలకు అనుగుణంగా మానవ వనరుల అభివృద్ధి పరచడం
- ఎలిమెంటరీ స్థాయిలో, సెకండరీ స్థాయిలో విస్తృత ప్రాతిపదికపై విద్యనందించడం
- దేశం అంతటా విద్యార్థులు అధ్యయనం చేయాల్సిన అంశాలు ఒకేలా ఉండడం.
- కనిష్ట అభ్యసన స్థాయిలు లేదా ప్రమాణాలు (MLL-Minimum Learning Levels) నిర్ధారించుకుని, సాధించుటకోసం శిశుకేంద్రికృత - కృత్యాధార మూల్యాంకనాన్ని అమలు పరచుట

జాతీయ విద్యావిధానం-1988 ప్రకారం ఎలిమెంటరీ దశకు సిఫార్సు చేసిన పఠనీయ విషయాలు

ప్రాథమిక దశ (5 సంవత్సరాలు)

ఒక భాష	- 30%
గణితం	-15%
పరిసరాల విజ్ఞానం	-15%
పని అనుభవం	- 20%
కళా విద్య	-10%
ఆరోగ్య వ్యాయామ విద్య	-10%

ఉన్నత ప్రాథమిక దశ (3 సంవత్సరాలు)

మూడు భాషలు	-32%

గణితం	-12%
శాస్త్ర విజ్ఞానం	-12%
సాంఘిక శాస్త్రం	-12%
పని అనుభవం	-12%
కళావిద్య	-10%
ఆరోగ్య వ్యాయామ విద్య	-10%

జాతీయ విద్యా ప్రణాళికా చట్రం-2005

జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం-2005

- జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం అంటే దేశమంతా ఏకరూపత్వం తెచ్చే ప్రణాళిక కాదు. భిన్న భౌగోళిక, సాంస్కృతిక వాతావరణాలకు అనుగుణంగా రూపుదిద్దుకునేందుకు అవసరమయిన ప్రణాళిక
- దీనిలో అన్ని సాధారణ ముఖ్యాంశాలతో పాటు ఎవరికి వారు మార్చుకోగల అంశాలు ఉంటాయి.
- NPE, POA-Plan Of Action బాటన ప్రకారం 14 ఏళ్ల వరకూ పిల్లలందరూ బడిలో చేరడానికి, బడిలో కొనసాగడానికి పాఠశాల విద్యలో రాణించడానికి విద్యార్థి కేంద్రమైన విద్య అవసరం
- సంగతత్వం, సరళత్వం, నాణ్యత జాతీయ పాఠ్య ప్రణాళికా దృక్పథాలుగా ఉండాలని POA సూత్రీకరించింది

యశ్‌పాల్ కమిటీ - భారం లేని విద్య

- జాతీయ విద్యా విధానం లో రావలసిన మార్పుల అధ్యయనం కోసం 1993 వ సంవత్సరంలో మానవ వనరుల శాఖ ప్రొ.యశ్‌పాల్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది.
- ఇది 'భారం లేని విద్య' పేరుతో నివేదిక అందించింది
- యశ్‌పాల్ అధ్యక్షతన ఏర్పాటైన ఈ కమిటి విశ్లేషణంలో పాల్గు మార్గదర్శక సూత్రాలను సూచించింది
  1. పాఠశాల వెలుపలి జీవితాలతో జ్ఞానాన్ని అనుసంధానించడం
  2. కంఠస్థం చేసే పద్ధతులని నిరుత్సాహపరచడం
  3. పాఠ్యప్రణాళికను సుసంపన్నం చేయడం
  4. పరీక్షలను సరళీకరించడం

జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం నందలి ముఖ్య అంశాలు

- విద్యార్థులు స్వయంగా సహజంగా అభ్యసించే విధంగా తరగతి ఉండాలి.
- పిల్లలు ప్రశ్నించడం, బడిలో నేర్చుకున్నదాన్ని బయట అనుభవాలతో అన్వయించుకోవడం ఉండాలి
- పూర్వ ప్రాథమిక స్థాయిలో అభ్యసనం బోధనా రూపంలో కాకుండా ఆడుతూ పాడుతూ నేర్పించేవిగా ఉండాలి
- విద్యార్థి సామర్థ్యం, ప్రతిభాపాటవాలకు ఉపాధ్యాయుడు ప్రేరణ కలిగించాలి
- ఉపాధ్యాయ వ్యవస్థలో ప్రారంభ మరియు నిరంతర వృత్తిపరమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలి.
- బహుళ సంస్కృతికపరమైన విద్య, సాంస్కృతిక ప్రత్యేక దృష్టి అవసరం ఎంతైన ఉంది.
- ఆంగ్ల బోధనోద్దేశం-బహుభాషావాదం

జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం - అధ్యాయాలు

- మొత్తం 5 అధ్యాయాలలో వివరించడం జరిగినది
  1.దృక్పథం
  2.అభ్యసనం, జ్ఞానం
  3.పాఠ్యాంశాలు, పాఠశాల స్థాయిలు, మూల్యాంకనం
  4.పాఠశాల, తరగతి గది వాతావరణం
  5.సంస్థాగత సంస్కరణలు

అధ్యాయం-1 దృక్పథం

- బహుళత్వం గల మన సమాజంలో ఒక జాతీయ విద్యా వ్యవస్థలను బలోపేతం చేయవలసిన ఆవశ్యకత ఉంది.
- భారం లేని విద్య లోని అంశాల ఆధారంగా పాఠ్యప్రణాళికా భారాన్ని తగ్గించాలి
- పాట్య ప్రణాళికా సంస్కరణలకు అనుకూలం అయిన వ్యవస్థాగత మార్పులు
- మన రాజ్యాంగంలో చెప్పుకున్న సామాజిక న్యాయం, సమానత్వం, లౌకికత్వం వంటి విలువల ఆధారంగా గల పాఠ్య ప్రణాళిక రూపొందించాలి
- అందరికి నాణ్యతతో కూడిన విద్యనందించే హామీ
- ప్రజాస్వామిక పద్ధతులు, విలువలు, స్త్రీ పురుష సమానత్వం, షెడ్యూలూ కులాల, తెగల సమస్యలు, వికలాంగుల అవసరాలు, ఆర్థిక రాజకీయ ప్రక్రియలో వీరు పాల్గొనే సామర్థ్యాలు గుర్తించి వాటికి నిబద్ధంగా ఉండే పౌరులను తయారుచేయడం

అధ్యాయం-2 అభ్యసనం, జ్ఞానం

- పిల్లవాడిని ఒక సహజ సిద్ధ అభ్యాసిగా, జ్ఞానాన్ని స్వీయ కార్యకలాపం వలన సంభవించేదిగా గుర్తించాలని ఈ అధ్యాయం స్పష్టం చేస్తోంది.
- విద్యార్థులు ఉపాధ్యాయుడి మాటలను తిరిగి వల్లిస్తూనో, లేదా ఉపాధ్యాయుడి ప్రశ్నలకు జవాబిస్తూనో ఉండక విద్యార్థుల సొంత ఆలోచన వినగలిగేలా పాఠ్య ప్రణాళిక ఉండాలి.
- కేవలం పాఠ్య అంశాలే కాక విద్యార్థులు ఒత్తిడి నుంచి బయటపడి ఊపిరి పీల్చుకోవడానికి తగినంత సమయం ఉండాలి.
- అభ్యసన వైకల్యం అంటే శ్రవణం, భాషణం, పఠనం, లేఖనం, హేతువివేచన, గణితం వంటి సామర్థ్యాలలో తగిన స్థాయికి చేరుకోలేక పోవడం
- కేంద్రీయ నాడీ వ్యవస్థ సరిగా పనిచేయకపోవడం వలన అభ్యసన వైకల్యం సంభవిస్తుంది
- విద్యార్థి తనలో తాను జ్ఞానాన్ని నిర్మించుకునేలా బోధన ఉండాలి
  - ట్రాఫిక్ లైటు దగ్గర ఉమ ఎందుకు ఉన్నట్టుండి ఆగిపోయింది?

  ఈ ప్రశ్న విద్యార్థిలో ఆసక్తిని పెంపొందించి, తనంతట తానుగా నేర్చుకునే అవకాశం కల్పిస్తుంది.
- అనుభవాల నిర్వహణ క్రింది అంశాల ద్వారా జరుగును
  - పరిశీలన
  - భాగస్వామ్యం
  - మాట్లాడడం
  - చేయడం

NAVA CHAITANYA STUDY MATERIAL

పాఠ్య ప్రణాళిక పట్ల వైఖరి

- ప్రస్తుతం మన విద్య కొలవదగిన ప్రవర్తనలు సాధించడానికి దృష్టిలో ఉంచుకుని రూపొందించిన పాఠ్య ప్రణాళికపై ఆధారపడింది.
- ఇలా కాకుండా విద్యార్థి తనంతట జ్ఞాన నిర్మాణం చేసుకునేవాడిలా చూడాలి.
- పిల్లలూ, ఉపాధ్యాయులు తరగతి గదిలో కలిసి పనిచేయాలి.
- బోధన వ్యూహంలో విమర్శనాత్మక పద్ధతి అమలుచేయాలి
  - విమర్శనాత్మక బోధనా వ్యూహం బహిరంగ చర్చల ద్వారా, సమిష్టి నిర్ణయాలు చేయగల అవకాశాల్ని కల్పిస్తుంది.
  - బోధనా దృక్పథాన్ని గుర్తించి ప్రోత్సహిస్తుంది.

పిల్లల్లో ఉండే ప్రాథమిక సామర్థ్యాలు

- బాషా
- సామాజిక ప్రాకృతిక ప్రపంచాలలో సంబంధాలను ఏర్పాటుచేసుకోవడం, నిలబెట్టుకోవడం, స్పందనలు, భావావేశాలు కలిగి ఉండడం

- శరీరపు కదలికలకు, ఆలోచనలకు మధ్య అన్వయాన్ని కల్పించుకుని పనిచేసేందుకు కావలసిన నైపుణ్యాలను కలిగి ఉండడం

పాఠ్య ప్రణాళికలో చేర్చదగిన జ్ఞానం ఎంపిక

- సంగతత్వం : భవిష్యత్తులో పెద్దయ్యాక ఉపయోగపడుతుందనే తప్పుడు భావనతో వ్యావహారిక అంశాలను ఎన్నుకొనే ప్రమాదం ఉంది. ప్రస్తుతం విద్యార్థికి జ్ఞాన నిర్మాణానికి పనికిరాని జ్ఞానంను పాఠ్య ప్రణాళిక లో చేర్చరాదు
- అభిరుచి : విద్యార్థి లక్ష్యాన్ని సాధించడానికి కావలసిన స్వయం ప్రోత్సాహాన్ని అందించేదిగా ఉండాలి
- అర్థవంతం : విద్యార్థికి ఒక కృత్యంగాని లేదా జ్ఞానం గాని అర్థవంతం అయినది అని భావిస్తే దాని పాఠ్యప్రణాళికలో ఉంచాలి.

సాధారణంగా నిత్యం పాఠశాలలో నిర్వహించాల్సిన కార్యక్రమాలు

1. సాధారణ కార్యక్రమాలు
    1. అసెంబ్లీ
    2. వివిధ ఉత్సవాలు, ప్రత్యేక కార్యక్రమాలు
    3. క్రీడలు
    4. స్వేచ్ఛగా ఆడుకునే సమయం
    5. సంభాషణలు, సంవాదాలు, చర్చలు
    6. పరిపాలనా నిర్వహణా కార్యక్రమాల్లో భాగస్వామ్యం
2. సబ్జెక్టులు

భాషలు, బోధనా మాధ్యమం, ఆంగ్లం, తృతీయ భాష, గణితం, సైన్సు, సామాజిక శాస్త్రాలు, చరిత్ర, కళలు, చేతివృత్తులు, పని



అధ్యాయం - 3 పాఠ్యాంశాలు, పాఠశాల దశలు, మూల్యాంకనం

ఆయా తరగతులకు సూచించిన పాఠ్య విషయాలు

ప్రాథమిక దశ (1నుంచి 5 తరగతులు)

- మాతృభాష, గణితం, పరిసరాల విజ్ఞానం - 1, -2, ఆరోగ్య కరమైన జీవిత విధాన కళలు

ఉన్నత ప్రాథమిక విద్య (6 నుంచి 8 తరగతులు)

-మాతృభాష, రెండవ భాష, ఆంగ్లము

-గణితం

-విజ్ఞానశాస్త్రాలు (భౌతిక శాస్త్రాలు, జీవ శాస్త్రాలు) - సాంకేతిక విజ్ఞానం

-సామాజిక శాస్త్రాలు (చరిత్ర భూగోళం, అర్థశాస్త్రం, పౌరనీతి)

-పని అనుభవం, కళావిద్య, ఆరోగ్య విద్య, వ్యాయామ విద్య, యోగ, స్కౌటింగ్, ఎన్‌సిసి

1. భాష

- భాష జ్ఞాపకాల, చిహ్నాల భాండాగారం
- మనం నిర్మించుకునే జ్ఞానానికి ఎక్కువగా భాషే మాధ్యమంగా పనిచేస్తుంది.
- మాతృభాషను నిరాకరించడమంటే పిల్లల అనుభవాలను నిరాకరించడమే అవుతుంది

భాషాభ్యసనంలో ఈ క్రింది సూత్రాలను సాధించడం ద్వారా మన లక్ష్యాలను సాధించవచ్చు

- మన పాఠశాలల్లో మాతృభాష బోధనా మాధ్యమంగా ఉండాలి

- ప్రాంతీయ భాష, మాతృభాష కాకపోతే మొదటి రెండు సంవత్సరాలు మాతృభాషలోనే విద్యా బోధన జరగాలి.
- ప్రాథమిక స్థాయిలో ప్రాంతీయ భాష తప్పనిసరిగా ఒక సబ్జక్టుగా ఉండాలి.

NAVA CHAITANYA STUDY MATERIAL

- మాధ్యమిక స్థాయిలో ప్రాంతీయ భాషలతో పాటుగా ఇంగ్లీషుకూడా ఒక సబ్జెక్టుగా ఉండాలి.
- హిందియేతర రాష్ట్రములలో హిందీ తోపాటు హిందీకాని మరో భాష నేర్చుకోవాలి.
  సంస్కృతం కూడా నేర్చుకోవచ్చు

- ఉన్నత పాఠశాల స్థాయిలో ఒక ప్రాచీన భాష, హైయ్యర్ సెకండరీ స్థాయిలో ఒక విదేశీ భాషను ప్రవేశపెట్టవచ్చు
- తరగతి గదిలో బహుభాషా వ్యూహాలను అమలుపరచడం ద్వారా బోధనా వ్యూహాలను రూపొందించుకోవాలి.

2. గణితం

- గణిత పాఠ్య ప్రణాళిక ఆసక్తికరంగా గణితేతర అంశాలతో ముడిపడినదిగా ఉండాలి.
- పూర్వ ప్రాథమిక స్థాయిలో అభ్యసనం బోధనం రూపంలో కాక, ఆడుతూ పాడుతూ నేర్పించేదిగా ఉండాలి
- పాఠమిక స్థాయిలో గణితాన్ని ఇతర అంశాలతో అన్వయం చేసుకునేలా ఆస్వాదాత్మక నైపుణ్యాలు, భావనలు పొందగలదిగా ఉండాలి
- మాధ్యమిక స్థాయిలో గతంలో నేర్చుకున్న అనుభవాలను, అమూర్త గణిత భావనలతో వినియోగించడం ద్వారా నేర్చుకునేలా ఉండాలి.
- సెకండరీ స్థాయిలో గణితం ఒక ప్రత్యేక కోర్సుగా చదవడం ప్రారంభం అవుతుంది.
- హయ్యర్ సెకండరీ స్థాయిలో గణితానికి గల బహుళ ప్రయోజనాలను విద్యార్థి అవగతం చేసుకునేలా పాఠ్య ప్రణాళిక ఉండాలి.

3. కంప్యూటర్ సైన్స్ - గణితం

- విస్తృతంగా పెరిగిపోతున్న కంప్యూటర్ టెక్నాలజీను అందిపుచ్చుకోవడానికి మన పాఠ్య ప్రణాళికలో సమాచార సాంకేతిక పరిజ్ఞానం, కంప్యూటర్ శాస్త్రాలు తప్పనిసరి కావాలి.

4. ప్రకృతి శాస్త్రాలు

- ప్రకృతిలోని వింతలను, విజ్ఞానాలను గురించి అన్వేషించాలని, ఊహించాలని మానవ మెదడు నిరంతరం ప్రతిస్పందిస్తూనే ఉంటుంది.
- ప్రాథమిక స్థాయిలో విద్యార్థి తనచుట్టూ ఉన్న ప్రపంచాన్ని ఆహ్లాదకరంగా తెలుసుకుంటూ దానితో సాన్నిహిత్యాన్ని పెంచుకునేలా ఉండాలి
- మాధ్యమిక స్థాయిలో శాస్త్రీయ సూత్రాలను పరిచితమైన ప్రయోగాల ద్వారా సరళమైన సాంకేతిక డిజైనులు, నమూనాల నిర్మాణం ద్వారా నేర్చుకునేలా ఉండాలి
- సెకండరీ స్థాయి విద్యా ప్రణాళికలో విద్యార్థి వివిధ అంశాలతో కూడిన శిక్షణ ద్వారా సైన్స్ ను నేర్చుకోవాలి.
  - మాధ్యమిక స్థాయికన్నా మెరుగైన సాంకేతిక అంశాలను, పరికరాలను ఉపయోగించి చేస్తూ నేర్చుకోవాలి.
  - స్థానిక ప్రాధాన్యత గల ప్రాజెక్టుల మీద పనిచేయడాన్ని శాస్త్ర సాంకేతిక అక్షరాస్యత గా గుర్తిస్తారు. దీనికి సెకండరీ ప్రణాళికలో అత్యంత ప్రాధాన్యత ఉండాలి
- హయ్యర్ సెకండరీ స్థాయిలో సైన్స్ ఒక ప్రత్యేకమైన అంశంగా నేర్పబడాలి. దీనిలో ప్రయోగాలకు సమస్యా పరిష్కారాలకు ప్రాధాన్యత ఇవ్వాలి.

5. సామాజిక శాస్త్రాలు

- ప్రాథమిక స్థాయిలో జీవ, సామాజిక పరిసరాలను భాష, గణితాలలో మిళితం చేసి బోధించాలి
- 3 నుంచి 5 వ తరగతి వరకూ జీవ, సాంఘిక పరిసరాల మధ్య సంబంధాన్ని అర్థం చేసుకోవడానికి, గుర్తించడానికి పరిసరాల విజ్ఞానంలో శిక్షణ ఇవ్వాలి.

- మాధ్యమిక స్థాయిలో సాంఘికశాస్త్రంలో చరిత్ర, భూగోళం, రాజనీతి శాస్త్రం, ఆర్థిక శాస్త్రం అంశాలను ప్రవేశపెట్టాలి.
- సెకండరీ స్థాయిలోకూడా చరిత్ర, భూగోళం, రాజనీతి, ఆర్థిక శాస్త్రాలకు చెందిన కీలక అంశాలకు ప్రాధాన్యత

ఇవ్వాలి

- హయ్యర్ సెకండరీ స్థాయిలోని అంశాలు విద్యార్థుల అవసరాలు, అభిరుచులు, అభిప్రాయాలకు అనుకూలంగా ఉండాలి.

6. కళావిద్య

- సుస్సంపన్నమైన, బహువిధమైన భారతీయ సాంస్కృతిక సంపదను విద్యార్థులు తెలుసుకోవడానికి కళావిద్య ను ఒక సాధనంగా 10 వ తరగతి వరకూ తప్పనిసరిగా అమలుచేయాలి

- కళావిద్యలో ప్రధాన అంశాలు నాలుగు

1. సంగీతం 2.నాట్యం 3.చిత్రకళ 4.థియేటర్ ఆర్ట్

7. ఆరోగ్య విద్య - వ్యాయామ విద్య

- పిల్లలు పెరిగేకొది తీసుకోవల్సిన ఆరోగ్యకరమైన జాగ్రత్తలు కరికులం లో వేర్వాలి.

- పాఠశాల ఆరోగ్య కార్యక్రమం ను 1940 లో ప్రవేశపెట్టారు. దీనిలో ప్రధాన అంశాలు ఆరు.

- ఆరోగ్య విద్యను ఎన్ఎస్ఎస్, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్.సి.సి వంటి విద్యార్థులతో అనుసంధానించవచ్చు.

8. పనివిద్య

- పాఠశాలలో పనిలో పాల్గొనడం ద్వారా కలిగే అనుభవం సామాజిక జీవితంలో కూడా పని విలువను గుర్తించడానికి, గౌరవించడానికి తోడ్పడుతుంది.

- పూర్వ ప్రాథమిక స్థాయి నుంచి సీనియర్ స్థాయి వరకూ పనికేంద్రీకృత విద్యా బోధన ఉండాలి.

9. వృత్తి విద్యలు - శిక్షణ

- మన పాఠశాలలో 10 నుంచి 12 సం. వృత్తివిద్యను, శిక్షణను అమలుజరపాలని ఆలోచిస్తున్నాం

- ఐటిఐ లు, పాలిటెక్నిక్ సంస్థలు, మెడికల్ కాలేజిలు, పరిశ్రమల సంస్థలు మొదలగు వాటితో ఇది సాధ్యం

- సెకండరీ మరియు హయ్యర్ సెకండరీ స్థాయిలో పిల్లలకు, వృత్తిపరమైన సైకాలజీ, కౌన్సిలింగ్ ఏర్పాట్లు కూడా అవసరం.

10. శాంతి కోసం విద్య

- 5 సం. పిల్లలకు మెళకువగా ఉండడానికి, చెప్పడానికి శిక్షణ

- 7 సం. పిల్లలకు అనుభవాలను పంచుకోవడం ద్వారా

- 10 సం. పిల్లలకు అన్యాయాన్ని న్యాయంతో జయించే సందర్భాలను పంచుకోవడం ద్వారా

- 12 సం. పిల్లలకోసం శాంతి ప్రవక్తలా ఉండేలాంటి నియమాలను చెప్పడం ద్వారా శాంతి విద్యను బోధించాలి.

<u>విద్యా స్థాయిలు - వర్గీకరణ</u>

- 6 లేదా 8 సం. కు ముందరి దశ బాల్యారంభ దశ

- ఈ దశలో అందించాల్సిన విద్య బాల్యారంభ విద్య (ECE-Early Child Education)

- బాల్యరంభ విద్య లోని కీలక అంశం పిల్లలకు రక్షణ, అవకాశాలు, అనుభవాలు కల్పించడం, తద్వారా వారి భౌతిక, మానసిక, సాంఘిక, ఉద్వేగ వికాసానికి తోడ్పడడం.

- బాల్యరంభ దశ విద్యార్థులను పాఠశాలకు సంసిద్ధులను చేసేలా ఉండాలి.

- 1 నుంచి 8 వ తరగతి వరకూ ప్రాథమిక పాఠశాల విద్యగా పరిగణిస్తున్నాం

- పిల్లల్లో భాషా సామర్థ్యాలు పెంపొందించడమే ప్రాథమిక పాఠశాల మొదటి లక్ష్యం

- సెకండరీ విద్య స్థాయిలో ప్రవేశ పెట్టబడే కోర్సులు వివిధ అంశాలతో కూడి విభిన్నంగా ఉండాలి

- నచ్చిన కోర్సులను నేర్చుకునేందుకు పిల్లలు తమ సామర్థ్యాలను వినియోగించుకునే అవకాశం ఉండాలి.

- చాలామంది విద్యార్థులు ఈ దశ నుంచే పాఠశాల మానివేసి ఉత్పాదక రంగంలో చేరిపోతారు.

- హయ్యర్ సెకండరీ స్థాయిలో ప్రస్తుతం మనం కేవలం ప్రవేశ పరీక్షలకు, బోర్డు పరీక్షలకు సిద్ధం చేసే విధంగా 'అకడమిక్ స్రవంతి' కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతున్నది.

- ఈ స్థాయిలో విద్యార్థి తన అభిరుచులు, సహజసామర్థ్యాలు అనుగుణంగా భవిష్యత్తు అవసరాలకు తగిన కోర్సును ఎంపిక చేసే విధంగా ఉండాలి.

ఓపన్ స్కూళ్లు & బ్రిడ్జ్ స్కూళ్లు

- బడి బయట పిల్లలు ఒక స్థాయికి చేరుకొని, తమ వయసుకు తగిన తరగతిలో మన పాఠశాలలో చేరడానికి తగిన బేసిక్స్ అందించడం కోసం ఏర్పాటు చేసినవే బ్రిడ్జ్ స్కూళ్లు.
- ఇంటివద్దనే ఉంటూ లేదా పాఠశాల వయస్సు దాటిన వారు పాఠశాల విద్యను నేర్చుకోవడానికి కొన్ని రాష్ట్రములు ఓపన్ స్కూళ్లను నిర్వహిస్తున్నాయి.

మూల్యాంకనం

- మూల్యాంకనం ప్రస్తుతం కేవలం విద్యార్థి ఎంతవరకూ గుర్తు పెట్టుకోగలిగాడు అన్నది పరీక్షించే విధంగా ఉన్నాయి.
- కాని మూల్యాంకన విధానాలు, పరీక్షలు విశ్వసనీయంగానూ నమ్మదగినవి గానూ ఉండాలి అని జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం వివరిస్తునది
- పుస్తకాలు చూసి రాసే పరీక్షా పద్ధతిని మన పాఠశాలల్లో అమలు చేయాలని ఇది తెలియచేస్తున్నది.
- విద్యార్థులలో స్వీయ మూల్యాంకనా భావాలను పెంపొందించాలి.
- బాల్యారంభ విద్య, 1-2 తరగతులలో వివిధ కృత్యాలను, ఆరోగ్యాన్ని, శారీరకాభివృద్ధిని మూల్యాంకనం చేయాలి.
- 3-8 తరగతులలో పరిశీలనలు, మౌఖిక పరీక్షలు, లిఖిత పరీక్షలు ఉండాలి.
- గుణాత్మక మైన రిపోర్టులతోపాటు గ్రేడులు కూడా ఈ దశలోని మూల్యాంకనంలో ఉండాలి.
- 5 వ తరగతి నుంచి పిల్లల స్వయం మూల్యాంకనాన్ని కూడా రిపోర్టులలో నమోదు చేయాలి
- 8 వ తరగతి నుంచి సంవత్సర పరీక్షలు, టెర్మినల్ పరీక్షలు ఉండాలి. అప్పటికి విద్యార్థులలో పరీక్షకు సిద్ధం అయ్యే శారీరక సామర్థ్యం పెరుగుతుంది.
- వీరికి ఇచ్చే రిపోర్టు కార్డులో ఆరోగ్యం, శారీరకశక్తి లాంటి సాధారణ పరిశీలనలు అన్నీ చేర్చాలి
- 9-12 తరగతులకు స్వీయ మూల్యాంకనంతో పాటు ఈ దశలో ఎక్కువగా పరీక్షల మీద ప్రాజెక్టుల మీద ఆధారపడి జ్ఞానాన్ని మూల్యాంకనం చేయాలి.

అధ్యాయం - 4 పాఠశాల, తరగతి గది వాతావరణం

- విద్యాభ్యసన ప్రక్రియను అందించే ముఖ్య వనరులు పాఠశాలలు.
- పాఠశాలలను అభ్యాసక సమాజం ఉండే సంస్థారూప క్షేత్రాలుగా చెప్పవచ్చు
- ఈ అభ్యాసక సమాజంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉంటారు.

పాఠశాలలో ఉండాల్సిన కనీస అంశాలు

- ఆహ్లాదకరమైన, సమర్థవంతమైన భౌతిక వాతావరణం
- కార్యక్రమాలలో పిల్లలు అందరూ భాగస్వామ్యులు కావడానికి అవకాశం కల్పించేలా ఉండాలి.
- విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించేదిలా ఉండాలి.

గ్రంథాలయం

- వివిద అభ్యసనా వనరులు అందిచేదిగా ఉండాలి. ఉదాహరణకు పాఠ్య పుస్తకాలు, అనుబంధ పుస్తకాలు, అభ్యసనా సామాగ్రి, అట్లాసులు, కరదీపికలు, ఆడియో వీడియో పరికరాలు ఉండాలి.
- పాఠశాలలో గ్రంథాలయం ఉండాలి. వారానికి కనీసం ఒక పిరియడు గ్రంథాలయానికి కేటాయించాలి. వేసవి సెలవుల కాలంలో కూడా గ్రంథాలయం తెరిచి ఉండాలి.

ప్రయోగశాల

- విద్యార్థులకు అవసరం అయిన విద్యా సాంకేతిక పరిజ్ఞానం అందించాలి.
- ఉత్తమమైన పరికరాలతో కూడిన ప్రయోగశాలలు ఉండాలి.
- క్లస్టర్ స్థాయిలో ఒక మంచి ప్రయోగశాలను ఏర్పాటుచేసి, వారానికోపూట విద్యార్థులు క్లస్టర్ ప్రయోగశాలకు

వెళ్లేలా ప్రణాళికలు రచించుకోవాలి.

పని దినాలు

- సంవత్సరంలో కనీసం 200 పని దినాలు ఉండాలని జాతీయ పాఠ్యప్రణాళికా చట్రం - 1988 పేర్కొన్నది.
- పాఠశాల సాంవత్సరిక ప్రణాళికను రాష్ట్రస్థాయిలో రూపొందిస్తున్నారు.
- స్థానిక వాతావరణాన్ని బట్టి మన వార్షిక ప్రణాళికలో మార్పులు చేయవచ్చు. అంటే
  - ఋతుపవనాలని, వరదలను దృష్టిలో ఉంచుకుని ఆ రోజులలో పాఠశాలకు సెలవులు ఇవ్వడం
  - పంట కోత కోసుకునే రోజులలో సెలవులు ఇవ్వాలనీ, వేసవికాలంలో బడి పెట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారని ఈ జాతీయ పాఠ్య ప్రణాళికా చట్రం అభిప్రాయపడింది

పిరియడ్ ల కేటాయింపు

- సంవత్సరం ప్రారంభంలో, చివర్లి 2 లేదా 3 రోజులు స్కూలుకు సాంవత్సరిక ప్రణాళిక రూపొందించుకోవాలి.
- సాధారణంగా 45 ని. ఉన్న పిరియడ్‌ను హస్త కళలు, ప్రాజెక్టులు ప్రయోగాల వంటి వాటికోసం కొన్ని పెద్ద పిరియడ్‌లుగానూ మిగిలినవి చిన్న పిరియడ్‌లుగానూ మార్చాలి.
- ఉపాధ్యాయుడు ప్రతిరోజు కనీసం 45 ని. సమయం ఆనాటి కార్యక్రమాల సమీక్షకు, తరువాతి రోజు నోట్సు తయారీకి ఉపయోగించుకోవాలి.
- ఉపాధ్యాయునికి సంవత్సరానికి 20 రోజులు వృత్యంతర శిక్షణ కోసం కేటాయిస్తున్నారు.

అధ్యాయం - సంస్థాగత సంస్కరణలు

- ఈ విభాగంలో విద్య సార్వత్రిక పట్ల శ్రద్ధ, ఉపాధ్యాయ విద్య, పరీక్షల సంస్కరణ, విన్నూత్న ఆలోచనలు, ప్రయోగాలు నూతన భాగస్వామ్యాలు వంటి అంశాలను చేర్చారు.



సార్వత్రిక పట్ల శ్రద్ధ

- వివిధ స్థాయిలలో నాణ్యత గల విద్యను అందించడం ఎలా అన్నది పాఠ్య ప్రణాళికా సంస్కరణలలో కీలకం అయినది
- మన విద్యా వ్యవస్థ మరింత సరలంగా ఉండేలా ఆధునీకరింపబడాలి అని పిడిపి-1992 చెప్పింది.
- కాని పాఠశాల విద్య కోసం ప్రస్తుతం రూపొందిస్తున్న ప్రణాళికలు ఎక్కువగా పై అధికారుల నుంచి క్రిందకు దిగుమతి అయ్యేవిగా ఉంటున్నాయి.
- SCERT, పాఠశాల విద్యా డైరక్టరు కార్యాలయం అన్ని స్కూళ్లలోనూ ఒకే విధంగా ప్రణాళికలు రూపొందించి పంపుతున్నారు.
- ఇవి కేవలం ఆయా సబ్జక్టులను ఎన్ని గంటలలో బోధించాలి అన్న అంశం ఆధారంగానే నిర్మింపబడుతున్నాయి.
- కాని కొఠారి కమిషన్ ప్రతి పాఠశాలకు ప్రత్యేకంగా పాఠశాల స్థాయి పాఠ్య ప్రణాళిక ఉండాలని నొక్కి చెప్పింది.

పాఠ్య ప్రణాళికా రచన, ఉపాధ్యాయ విద్య

- ఉపాధ్యాయ విద్యను సాధారణ కోర్సుల స్రవంతిలో కలపాలని కొఠారి కమిషన్ సూచించింది.
- కాని ఈ నాటికి ఉపాధ్యాయ శిక్షణ సంస్థలు మిగిలిన సంస్థలతో ఎలాంటి సంబంధం లేకుండానే నడుస్తున్నాయి.
- పన్నెండేళ్ల విద్య అనంతరం సెకండరీ టీచరుకు 5 సం. శిక్షణ అవసరం అని చటోపాధ్యాయ కమిటీ పేర్కొన్నది
- సైన్సు, ఆర్ట్ కళాశాలల్లో ఉపాధ్యాయ విద్య కూడా ఒక కోర్సుగా ఉండాలని ఈ కమిటీ సూచించింది
- ఉపాధ్యాయ శిక్షణ పొందేవారు స్వయం అభ్యసన సామర్థ్యాన్ని పొందేట్లు, స్వతంత్రంగా ఆలోచించేట్లు ఉండాలని యశ్‌పాల్ కమిటీ రిపోర్టు -1993 (భారం లేని అభ్యసనం) చెబుతోంది.
- విద్యా కమిషన్ (1964-65) విశ్వవిద్యాలయాలు ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణలు నిర్వహించాలని, కనీసం 5 సం. లకు 2 నుంచి 3 నెలల శిక్షణ అవసరం అని పేర్కొంది
- విద్యా పరిశోధనలకోసం శిక్షణా సంస్థలు నెలకొల్పాలి. ఇవి ఉపాధ్యాయుల నైపుణ్యాన్ని పెంచేలా పునశ్చరణ తరగతులు, విద్యా సెమినార్లు, వర్క్‌షాప్‌లను నిర్వహించాలి.

పరీక్షల సంస్కరణ

- 10, 12 తరగతుల చివర నిర్వహించే పరీక్షల్ని మార్పు చేయాలని భారంలేని అభ్యసనం నివేదిక సూచించింది.
- విద్యార్థులకు ప్రవేశ పరీక్షలు, బోర్డు పరీక్షలు ఎట్టిపరిస్థితులలోనూ 5, 8, 11 తరగతులకు జరుపకూడదు.
- 11వ తరగతిలో చేరాలనుకునే వారికి మాత్రమే పదవ తరగతిలో పబ్లిక్ పరీక్ష పెట్టాలి. మిగిలిన వారికి పాఠశాల నుంచి సర్టిఫికేటు ఇవ్వాలి.
- విషయాధారిత పరీక్షకు బదులు అవగాహన, సమస్యల సాధనపై ఆధారపడిన పరీక్ష విధానం కావాలి
- పరీక్షల్ని పిల్లలు చదివే స్కూలులోనే నిర్వహించాలి. తప్పుడు పద్ధతులని నిరోధించడానికి వేరే పాఠశాల ఉపాధ్యాయులను పర్యవేక్షకులుగా నియమించాలి.
- పరీక్షల్ని ఎట్టి పరిస్థితులలోనూ వాయిదా వేయరాదు.
- పాస్/ఫెయిల్ విధానం మానివేసి, తగినంత ప్రావీణ్యం సంపాదించని విద్యార్థిని 'మళ్ళీ పరీక్షకు సిఫారసు చేయడమైనది' అనాలి
- గణితం, ఇంగ్లీషు వంటి సబ్జక్టులను సాధారణ స్థాయి, ఉన్నత స్థాయి అని రెండు దశలుగా పరీక్షించాలి.

NAVA CHAITANYA
STUDY MATERIAL